మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు నివాళి

నారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

గరిడేపల్లి, మార్చి 9: మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోటు నారాయణ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం వెలిదండలో గ్రామంలో పోటు నారాయణ చిత్రపటానికి భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రమాకాంత రావు, నల్లమోతు చైతన్య, పోటు నవీన్, జతిన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి'

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ లింగరాజు యాదవ్

నూతనకల్, మార్చి 9: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎంపీటీసీ గార్డుల లింగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను, ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నారాయణ, అనీల్, లింగయ్య, రామస్వామి, కృష్ణమాచారి, కృష్ణ, లింగన్న, మోజేషు, వెంకన్న, సైదులు, నాగరాజు, రాజయ్య, అశోక్, సతీశ్, ఉమేశ్, నరేశ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

'సంత్ సేవాలాల్ ఆశయాలను సాధించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్ చౌహాన్

సూర్యాపేట టౌన్, మార్చి 9: చీకట్లో మగ్గుతున్న గిరిజన తండాలను, అక్కడి ప్రజలను వెలుగులోకి తెచ్చిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని, ఆయన ఆశయాలను సాధించాలని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్ చౌహాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బంజారా జాతిలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన యోధుడని కొనియాడారు. సేవాలాల్ ఆశయాలను సాధించే దిశగా గిరిజన శక్తిని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ పృథ్వీరాజ్ చౌహాన్, డాక్టర్ రాజేశ్‌నాయక్, గిరిజన శక్తి రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ గుగులోతు రాజునాయక్‌తో పాటు సూర్యంనాయక్, ధరావత్ వెంకటేశ్‌నాయక్, డాక్టర్ రాజారాం, స్వప్ననాయక్, అనంతుల మధు, జ్యోత్స్నబాయి, అనూషబాయి, శ్రీనివాస్‌నాయక్, చిరంజీవి, శ్రీమన్‌నాయక్, మోతీలాల్, శ్రీధర్, నాగేశ్వర్, లచ్చిరాం, సైదా, పూల్‌సింగ్, నగేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీలను నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలి'

నేరేడుచర్లలో డప్పు ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడుచర్ల, మార్చి 9: ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు (ఏ,బీ,సీ,డీ) గ్రూపులుగా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేరేడుచర్లలో శనివారం రాత్రి భారీ డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికలోని లోపాలను సవరించి వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంత్రి వర్గ విసరణలో ఇద్దరు మాదిగలకు స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్, పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య, నాయకులు నన్నెపంగ సైదులు, ఎడవెల్లి చంద్రయ్య, బచ్చలకూరి ప్రసాద్, ఇంజమూరి వెంకన్న, శ్రీకాంత్, శంకర్, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరబాబు, శేఖర్, హిందూజా, కార్తీక్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట'

సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 9: మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్మాణ చివరి దశలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో పర్యటించి, సమస్యలను తెలుసుకొని 26వ తేదీన తాసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు దరఖాస్తులు అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సిద్దిల వెంకటయ్య, తిరపయ్య, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చందాల భిక్షం, షేక్ సైదా, నెట్టే వెంకటేశ్వర్లు, మాడూరి నరసింహాచారి, వీరస్వామి, ఆవుల సైదులు, చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సభకు తరలిన పద్మశాలీలు

నేరేడుచర్ల నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

నేరేడుచర్ల, మార్చి 9: పద్మశాలీల హక్కుల సాధనకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలీ మహాసభకు నేరేడుచర్ల మండలం నుంచి పద్మశాలీ సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా తొలుత పద్మశాలీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సభకు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో నాయకులు రెబ్బ రమేశ్, నక్క రాంబాబు, నక్క శ్రీను, కొంగరి శ్రీను, పాపని శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, శేఖర్, చిట్టిప్రోలు ఉపేందర్, విప్ప నాగరాజు, రెబ్బ సత్యనారాయణ, రవి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై అసత్య ప్రచారం

- కృష్ణతండా సెక్రటరీ విధులకు సక్రమంగా హాజరుకావడం లేదనే బి అవాస్తం
- ఎంపీడీఓ జగదీశ్

కృష్ణతండాలో విచారణ చేపడుతున్న ఎంపీడీఓ జగదీశ్

మఠంపల్లి, మార్చి 9: మండలంలోని కృష్ణతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, పనులు సరిగా చేయించడం లేదని ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఎంపీడీఓ జగదీశ్ ఆదివారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో కార్యదర్శి లక్ష్మీపార్వతిపై చేస్తున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు. లక్ష్మీపార్వతి కృష్ణతండాతో పాటు రామచంద్రాపురం తండాకు కూడా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారని, రెండు తండాల్లోనూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలినట్లు ఎంపీడీఓ వెల్లడించారు. అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాలిక కిడ్నాప్ కేసు నిందితుల అరెస్ట్

- గంటల వ్యవధిలోనే ఛేదించిన పోలీసులు
- ఇద్దరు యువకుల అరెస్ట్.. కారు, సెల్‌ఫోన్ సీజ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్‌లో నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ, ఎస్ఐ

కాటారం, మార్చి 9: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి కారులో తీసుకెళ్లిన యువకుల గుట్టురట్టయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం జరిగిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో సూర్యాపేట జిల్లా మల్కాపురం, మిర్యాలగ్రామాలకు చెందిన పొల్ల వేణు, పొన్న దిశాంత్‌ను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. కాటారం పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్ట్ వివరాలను సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అభినవ్ వెల్లడించారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన పొల్ల వేణుకు ఇన్‌స్టాగ్రామ్‌లో మండల కేంద్రానికి చెందిన బాలిక పరిచయమైంది. బాలికను ట్రాప్‌చేసిన వేణు దిశాంత్‌తో కలిసి కారులో శనివారం మధ్యాహ్నం కాటారానికి వచ్చి పెళ్లి చేసుకుందామంటూ మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయం తెలిపారు. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు ఆదేశాల మేరకు ఎస్ఐ అభినవ్ రెండు టీంలను ఏర్పాటు చేసి కిడ్నాప్ చేసిన వ్యక్తుల ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బాలికను తీసుకెళ్తున్న కారును గుర్తించి జాతీయ రహదారి వెంట ఉన్న పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేశారు. కాగా బాలికను హైదరాబాద్ వైపు తీసుకెళ్లకుండా యువకులు కారును ఖమ్మం వైపు తీసుకెళ్తుండగా ఐటీ కోర్ పోలీసుల సాయంతో నిందితులను తొర్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుకున్నారు. దీంతో వేణు, దిశాంత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితులు వాడిన కారు, సెల్ ఫోన్‌ను సీజ్ చేశారు. బాలికను భరోసా కేంద్రానికి పంపించినట్లు వెల్లడించారు. గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించి నిందితులను పట్టుకున్న సీఐ నాగార్జునరావు, ఎస్ఐ అభినవ్, ఐటీ కోర్ పీసీ వేణు, సైబర్ వింగ్ పీసీ స్వామి, కానిస్టేబుళ్లు జంపన్న, లక్ష్మీరాజు, సాంబశివరావు, లవన్, హోంగార్డు తిరుపతి, డబ్ల్యూపీసీ రజనితో పాటు సిబ్బందిని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అభినందించారు.

'భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్

కోదాడ టౌన్/కోదాడ రూరల్, మార్చి 9: ప్రభుత్వం భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ కోరారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2005/1 యాక్టును రద్దు చేయించి సర్వీస్ రూల్స్‌ను మార్చి ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా, డిప్యూటీ డీఈఓలుగా ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుంటి సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి నాగుల భిక్షపతి, లక్ష్మీనారాయణ, బషీర్, సీతారామశర్మ, పద్మావతి, ఫాతిమా, మోతీలాల్, రాములు, రవీంద్ర, కొంపెల్లి శ్రీనివాసరావు, కృష్ణవేణి, చిన్నప్ప, గోపిరెడ్డి పాల్గొన్నారు.

'అడవులను, ఖనిజ సంపదను కాపాడాలి'

సదస్సులో మాట్లాడుతున్న ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణరావు

సూర్యాపేట టౌన్, మార్చి 9: అడవులను, ఖనిజ సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో న్యాయవాది తల్లమల్ల హనేస్ అధ్యక్షతన నిర్వహించిన ఆదివాసీ హక్కుల సంఘీభావ సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. అడవులను, ఆదివాసీల హననాన్ని ఆపేందుకు ఉద్యమించాలని అన్నారు. పాలకులు గత రెండున్నర శతాబ్దాలుగా ఆదివాసీల జీవించే హక్కును కాలరాస్తున్నారని విమర్శించారు. నక్సలైట్ల పేరిట ఆదివాసీలను ఎన్‌కౌంటర్, హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. సదస్సులో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ జిల్లా కన్వీనర్ ఎల్.భద్రయ్య, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, నారబోయిన వెంకట్‌యాదవ్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగయ్య, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొచ్చర్ల వేణు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, బంజారా నాయకులు, న్యాయవాదులు వీరేశ్‌నాయక్, రాజారాం, హనుమాన్, మట్టిపల్లి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రుద్రాక్షి దుర్గయ్య, యోగానందచారి, మట్టిపల్లి సైదులు, కోట గోపి, బట్టు రామచంద్రయ్య, అనంతరెడ్డి, పంగ రవి, రామయ్య, మందడి వెంకటరెడ్డి, నల్లెడ మాధవరెడ్డి, కరీం, చామకూరి నర్సయ్య పాల్గొన్నారు.

'గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న బుచ్చయ్యగౌడ్

ఆత్మకూర్.ఎస్, మార్చి 9: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా అందరికీ కాటమయ్య కిట్లు అందజేయాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీరా కేఫ్‌ను ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దంతూరి సోమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు జలగం మల్లేశ్, మండల అధ్యక్షుడు గునగంటి భిక్షం, నాయకులు కసగాని బ్రహ్మం గౌడ్, గిలకత్తుల సోమయ్య, కట్ల కరుణాకర్, బట్టిపల్లి వెంకన్న, అబ్బగాని లక్ష్మయ్య, గునగంటి శ్రీను, వెంకన్న, గుండ్ల లింగయ్య, గిలకత్తుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి'

హుజూర్‌నగర్, మార్చి 9: రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టే నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో నిర్వహించిన ప్రైవేట్ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ టీచర్లకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం సభ్యులు నాగమణి, రాంబాబు, ప్రకాశ్, శ్రీనివాసాచారి, కవిత, సునీత, వీరబాబు, సరిత, కరుణ, పద్మావతి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తుంగతుర్తి, మార్చి 9: మండల కేంద్రానికి చెందిన కొండ పద్మ అనే మహిళకు మంజూరైన రూ.31 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు మాట్లాడుతూ.. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ రాజు, వంశీ, అశోక్, వెంకన్న, సిద్దిక్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

తుంగతుర్తి, మార్చి 9: మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన ఏఎస్ఐ శిరంశెట్టి వెంకటేశ్వరరావు తన తల్లిదండ్రులు జనార్దన్‌రావు, కౌసల్య జ్ఞాపకార్థం ఆదివారం తుంగతుర్తికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు రూ.12 వేల విలువైన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సోమన్న, గాజుల యాదగిరి, కొండగడపుల యాకయ్య, తునికి వెంకన్న, భాస్కర్, బొంకురి శ్యాంసుందర్, ఎల్లబోయిన భిక్షం, నాగయ్య, నర్సయ్య, అబ్బగాని సత్తయ్య పాల్గొన్నారు.

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

చివ్వెంల, మార్చి 9: మండల కేంద్రంలోని ఊర చెరువు మట్టిని కొందరు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం జేసీబీల సాయంతో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించారు. చెరువు ఇప్పటికే అడుగంటి పోవడంతో కొత్తగా చేపడుతున్న భవన నిర్మాణాలకు మట్టిని సరఫరా చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. అధికారులు ఊర చెరువును సందర్శించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం'

మర్రిగూడ, మార్చి 9: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మెగావత్ చందూనాయక్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని అజిలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ ఉద్యోగాలు రాక యువత నిరాశ చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తప్పుడు కేసులకు భయపడేది లేదు

చండూరు, మార్చి 9: బీఆర్ఎస్ నాయకులను బెదిరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు పెడుతున్నారని, వాటికి కార్యకర్తలు భయపడరని బీఆర్ఎస్ లీగల్‌సెల్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బరిగెల నగేశ్ అన్నారు. ఆదివారం చండూరులో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి తప్పుడు కేసులు ఎన్నో ఎదుర్కొన్నారని, వాటికి భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారిపై పెట్టిన తప్పుడు కేసులపై లీగల్ సెల్ తగిన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో పార్టీ లీగల్ సెల్ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. నాయకులు ఇరిగి రామన్న, రామకష్ణ, శంకరాచారి, మహేశ్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ భూమిలో అక్రమ నిర్మాణం అడ్డగింత

అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఈఓ కుశలయ్య

చివ్వెంల, మార్చి 9: దేవాదాయ శాఖ పరిధిలోని భూమిలో బయటి వ్యక్తులు నిర్మాణాలు చేపడితే తగిన చర్యలు తీసుకుంటామని బండమీది చందుపట్ల గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ఈఓ కుశలయ్య హెచ్చరించారు. మండల పరిధిలోని బండమీది చందుపట్ల శివారులోని దేవాదాయ శాఖ భూమిలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో అక్రమంగా చేపడుతున్న ప్రభుత్వ భవన నిర్మాణాన్ని ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తమకు ఎటువంటి సమాచారం లేకుండానే కాంట్రాక్టర్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వెంటనే కాంట్రాక్టర్ అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని సూచించారు.

నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి : సీపీఎం


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటరెడ్డి

ఆత్మకూర్.ఎస్, మార్చి 9: ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం సీనియర్ నాయకుడు బెల్లంకొండ చక్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు నీరు వస్తుందన్న ఆశతో వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారని, ఇప్పుడు నీళ్లు రాక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడికి రైతులు హాజరై మద్దతు తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని విస్మరించి కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి అవిరెడ్డి అప్పయ్య, మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, సోమిరెడ్డి, దామోదర్‌రెడ్డి, యాతాకుల మల్లయ్య, గుండు లింగయ్య, రాచకొండ సైదులు, ఎరుకల నాగరాజు, మూల విజయ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


తుంగతుర్తి: గురువులతో పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి, మార్చి 9: తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి పాఠశాల 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎండీ.నసీరుద్దీన్, తాళ్లపెల్లి సోమన్న, కోట వెంకన్న, గోపాల్, బ్రహ్మచారి, గుండెగాని రాములుగౌడ్, తుమ్మ బాబు, పాలకుర్తి రాములుగౌడ్, ఎల్లయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన 1999-2001 బ్యాచ్ అన్ని గ్రూపుల విద్యార్థుల ఆదివారం స్థానిక బాలాజీ గ్రాండ్ హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో నాటి ప్రిన్సిపాల్ మామిడాల రామిరెడ్డి, అధ్యాపకులు గిరి, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవికుమార్, పూర్వ విద్యార్థులు దావుల వీరప్రసాద్, మేకల సతీశ్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, సైదులు, వంశీ, నర్సిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఎం పాఠశాల విద్యార్థులు..

జిల్లా కేంద్రంలోని ఎంపీఎం పాఠశాల 2008-09 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు వై.వెంకటేశ్వర్లు, రమణాచారి, ప్రకాశ్, సోమయ్య, నీరజ, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా కబడ్డీ పోటీలు